# కవితా!

సమకాలీన కవితల కాలనాళిక

26

మే-జూన్-జులై

2014



Rs. 25



**అలెన్ గిన్స్‌బర్గ్**

*3 జూన్ 1926 – 5 ఏప్రిల్ 1997*

అమెరికన్ బీట్నిక్ కవుల్లో ఒకడు. 1956లో గిన్స్‌బర్గ్ రాసిన దీర్ఘకవిత 'హౌల్' ఒక విధంగా బీట్ ఉద్యమం సృష్టించిన మహాకవిత. ఈ కవిత అమెరికన్ పెట్టుబడిదారీ వ్యవస్థకీ, ఆధిపత్య వాదానికీ వ్యతిరేకంగా నూతన తరం ఎక్కుపెట్టిన అక్షయతూణీరం. ఈ కవిత అచ్చయ్యి అవ్వటంతోనే అసంఖ్యాకంగా అమ్ముడుపోయింది. గిన్స్‌బర్గ్ ఉన్నట్టుండి ప్రపంచవ్యాప్తంగా యువకుల పాలిట ఆరాధ్య కవిగా మారిపోయాడు. దాదాపు రెండేళ్ళ పాటు భారతదేశంలోని వారణాసి, పాట్నా, కలకత్తా నగరాల్లో గడిపాడు. బౌద్ధమతం స్వీకరించాడు.

# కవితా! 26

సమకాలీన కవితల కాలనాళిక

నిర్వాహక సంపాదకుడు : శ్రీశ్రీ విశ్వేశ్వరరావు

సెల్ : 94906 34849

సంపాదకుడు : ఖాదర్ మొహియుద్దీన్

సెల్ : 90009 76999

ముఖచిత్రం : కేదార్‌నాథ్ సింగ్

లే-అవుట్ : ఎ. గిరిధర్

సెల్ : 97042 44344

మాట్లాడండి ! రాయండి !! కలవండి !!!

సాహితీమిత్రులు

విజయవాడ.

28-10-26/1, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2

ఫోన్ : 0866 2433359 సెల్ : 94906 34849

kavita.viswam@gmail.com



కవులు, రచయితల అభిప్రాయాలు వారి వారి స్వంతం. అవన్నీ అనివార్యంగా పత్రిక అభిప్రాయాలు కానవసరం లేదు. - పబ్లిషర్స్



కవిత్వ ప్రేమికులకు....

సాహిత్యాభిమానులూ, కవిత్వ ప్రేమికులూ తమ సంఘీభావం తెలుపుతూ...

సంవత్సరం పొడవునా **కవితా!** మీ తలుపు తట్టేందుకు వంద రూపాయలు సాహితీమిత్రుల పేర M.O., D.D పంపగలరు.




## కవిత్వం ఒక నిబంధన

చెస్వా మీవోష్

పోలిష్ కవి

నిజాయితీగా వుండాలనే కోరిక లోంచే సాహిత్యం పుడుతుంది. దేన్నీ దాచడానికి కాదు, తనను వేరెవరిగానో చూపడానికి కాదు. అయినప్పటికీ నువ్వు రాసేటప్పుడు కొన్ని బాధ్యతలు వుంటాయి. వాటిని నేను రూపానికి సంబంధించిన నియమాలంటాను. నువ్వు ప్రతిదీ చెప్పలేవు. మామూలుగా మనుషులు నిగ్రహం పాటించకుండా అతిగా మాట్లాడతారన్నది నిజం. కానీ కవిత్వం కొన్ని నిబంధనల్ని విధిస్తుంది. ఏమైనప్పటికీ నిన్ను నువ్వు తగినంతగా వ్యక్తం చేసుకోలేదనే తలపు ఎప్పుడూ వుంటుంది. ఒక పుస్తకం పూర్తయి బయటికి వస్తుంది. తరువాతైనా నన్ను నేను వ్యక్తం చేసుకుంటాననిపిస్తుంది. మరి తరువాతి పుస్తకం వెలువడినప్పుడు కూడా అలాగే అనిపిస్తుంది. ఇక నా జీవితం ముగుస్తుంది, అంతే!



# జ్ఞానపీఠంపై కవి కేదార్‌నాథ్

ఆయన కవిత్వంలో పాడైపోయిన ట్రక్కు చిగుళ్ళు తొడుగుతుంది...

ఆయన కవిత్వంలో మృతదేహం అద్భుత జీవితోత్సవంవైపు తదేకంగా చూస్తుంది...

ఆయన కవిత్వంలో రక్తసిక్తమైన చిన్న పదమొకటి వచ్చి "పద, ఇంటికి వెళదాం" అంటుంది...

ఆయన సుప్రసిద్ధ హిందీకవి కేదార్ నాథ్ సింగ్.

ఆధునిక హిందీ కవిత్వంలో నగరీయ చేతన ప్రబలంగా కనిపిస్తున్న రోజుల్లో గ్రామీణ నగరీయ చేతనల్ని చక్కగా మేళవించి కవిత్వం పలికిన కవిగా విమర్శకుల ప్రశంసలందుకున్న ప్రతిభాశాలి కేదార్ నాథ్ సింగ్ కి అత్యంత ప్రతిష్ఠాత్మకమయిన జ్ఞానపీఠ్ పురస్కారం లభించింది. హిందీలో ఈ పురస్కారాన్ని అందుకున్నవారిలో ఈయన పదో వ్యక్తి. హిందీ సాహిత్యంలో వీరికంటె ముందు సుమిత్రానందన్ పంత్, రామధారీసింహ్ దినకర్, అగ్నేయ్, మహాదేవివర్మ, నరేష్ మెహతా, నిర్మల్ వర్మ, కువర్ నారాయణ్, శ్రీలాల్ శుక్లా, అమర్ కాంత్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా పాత్రికేయుల ప్రశ్నలకు ఆయన ప్రతిస్పందనలు.....

*మీరు ప్రజాకవిగా ప్రసిద్ధులు...మరి ఈ జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ఎలా సమర్థించుకుంటారు?*

ప్రజాకవి అనేది చాలా పెద్ద మాట..ప్రజలవద్దకు నేను ఏ మేరకు వెళ్ళగలిగాననేది నాకే స్పష్టంగా తెలియదు. ప్రజాకవి అని పిలిపించుకునే అర్హత కలిగిన కవులు హిందీలో చాలామంది వచ్చారు. వారిలో కొందరికి అటువంటి గౌరవం దక్కింది, కొందరికి దక్కలేదు. అయితే నేను పల్లె నుంచి వచ్చినవాణ్ణి కాబట్టి ఇప్పటివరకూ ఏది రాసినా ఏమి చదివినా నా పల్లె స్మృతుల ఆధారంతోనే చేశాను. గ్రామీణ నేపథ్యం తాలూకు స్మృతులను మూటగట్టుకుని నేను ఢిల్లీ వంటి మహానగరంలో జీవిస్తున్నాను.

నా మూలాలే నా బలం, నా శక్తి. నా ప్రజలు, నా నేలా. నా నేపథ్యం వాటితో సంచితమయిన స్మృతులే నా మూలధనం. నేను నా సాహిత్యంలో వీటినే ఉపయోగిస్తూ ఉంటాను. శేషజీవితంలో కూడా నేను ఏది చేయాలన్నా వాటి పునాదుల మీద మాత్రమే, వాటి ఆధారంగా మాత్రమే చేయగలను. జ్ఞానపీఠ్ పురస్కారం, మొత్తం భారతీయ పరంపర నుంచి అందే అతి పెద్ద పురస్కారం. నేను దీన్ని ఎంతో వినమ్రతతో స్వీకరిస్తున్నాను.

*దేశంలోని ఇతర ప్రాంతాల్లో హిందీ భాష ఆధిపత్యాన్ని గురించి వివాదం చెలరేగిన సందర్భంలో మీకు ఈ పురస్కారం ఇస్తున్నట్టు ప్రకటన వెలువడింది. దీని విషయంలో మీ ప్రతిస్పందన ఏమిటి?*

ఇది చాలా దురదృష్టకరం. నా దృష్టిలో దేశంలోని భాషలన్నీ జాతీయభాషలే. మన రాజ్యాంగనిర్మాతలు ఎంతో వివేకంతో వ్యవహరించారు. హిందీని వాళ్ళు జాతీయ భాష అనలేదు, రాజభాష అన్నారు. ఇలా అనటం వెనుక ఎక్కడో ఒకచోట భారతదేశంలోని హిందీ, ఉర్దూ, బెంగాలీ, తమిళం, గుజరాతీ సహా అన్ని భాషలూ జాతీయ భాషలేనని భావించటానికి కావలసిన అవకాశం కల్పించారు. ఇవన్నీ వివిధ జాతుల భాషలు. అందుకే ఇవి జాతీయ భాషలు. నేను వీటిని ఇలానే చూస్తాను. హిందీని గానీ మరే ఇతర భాషనిగానీ ఇతరులమీద రుద్దటం అనే ప్రశ్నే ఉదయించదు. అలా రుద్దటం ఎంతమాత్రం సరయినది కాదు. సమస్త భాషల సాహిత్యమూ నా సాహిత్యమే. నేను విశ్వవిద్యాలయంలో తులనాత్మక సాహిత్యాన్నీ, భారతీయ సాహిత్యాన్నీ బోధించేవాణ్ణి.భారతీయ సాహిత్యం సమస్తం ఒకటేనని నేను విశ్వసిస్తాను. రాధాకృష్ణన్ భారతీయ సాహిత్యానికి ఒక నిర్వచనం ఇచ్చారు, సాహిత్య అకాడెమీకి అదే మూలమంత్రం. ఆ వాక్యాన్ని నేను ఒక ఆదర్శంగా స్వీకరించాను. "భారతీయ సాహిత్యం ఒక్కటే. అది అనేక భాషలలో లిఖించబడుతుంది" అని ఆయన అన్నారు. నేను భాషల అనేకత్వాన్ని అంగీకరిస్తాను. పెద్దభాష, చిన్నభాష అనే సమస్యే లేదు. హిందీ భారతీయ భాషలన్నింటికీ సోదరి వంటిది.అక్కా, చెల్లీ అనే ఆలోచనకే తావు లేదు.

*హిందీకి సంబంధించి మరో ప్రశ్న కూడా తలెత్తుతూ వుంటుంది. హిందీ అటు మార్కెట్ భాషగానూ మారలేదు, ఇటు ప్రజల మధ్య భావవినిమయ భాష గానూ మారలేదు. హిందీని భావ వినిమయ*

## పురస్కారం నాది కాదు, కాశీపురానిది

ఇది నాది కాదు, కాశీపురానిది ఈ పురస్కారం. ఎలాగూ నేను కాశీపురవాసినే. అందుకే, కృతజ్ఞతాపూర్వకంగా ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నాను. కాశీ మహానగరం నన్ను ఎంతగానో దీవించింది. అందుకే, వినమ్రంగా ఈ పురస్కారాన్ని కాశీ నగరానికే సమర్పిస్తున్నాను. ఇది హిందీ భాషామనీషకి లభించిన పురస్కారం. నేను కేవలం ఆ మనీషని గౌరవించే ఒక సామాన్యుణ్ణి. హిందీ ప్రపంచంలో ఎందరో మహామనీషలు జన్మించారు. ఆ శృంఖలలో నేను ఎక్కడా కనిపించను.

*భాష లేదా జీవిక నందించే భాషగా మార్చటంలో సాహిత్యం ఎలాంటి పాత్రను పోషించవచ్చు?*

హిందీ మార్కెట్టు భాషే. ఈ విషయం నేను బల్లగుద్ది మరీ చెప్పగలను. కొన్నాళ్ళక్రితం ఒక అతిపెద్ద అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేసే ఒక మహిళ నా దగ్గరికి వచ్చింది. ఈ సంస్థ తన వ్యాపార ప్రకటనలన్నీ ఇంగ్లీషులోనే తయారు చేస్తోంది.అయితే ఇప్పుడు మాకో పెద్ద సమస్య వచ్చిపడిందని ఆమె చెప్పింది. మేం మార్కెట్ కోసం వ్యాపార ప్రకటనలు తయారు చేస్తాం.ఎక్కువగా ఇంగ్లీషులోనే తయారు చేస్తాం.సమస్య ఏమిటంటే ఈ సువిశాలమయిన భారతదేశంలో కేవలం ఒక్క ఇంగ్లీషుతోనే పని గడవదు. మహానగరాలవరకూ పని గడిచిపోతుంది.కానీ మా వ్యాపారం చిన్న చిన్న పట్టణాలూ, గ్రామీణప్రాంతాలకూ విస్తరించాలంటే హిందీ భాష తప్పనిసరి అవసరం. ఇప్పుడు హిందీ, ఇంగ్లీషు భాషల్లో తయారయ్యే వ్యాపార ప్రకటనల నిష్పత్తి పూర్తిగా మారిపోయిందని ఆమె చెప్పింది. గతంలో 80 శాతం వ్యాపార ప్రకటనలు ఇంగ్లీషులో వచ్చేవి. ఇప్పుడవి 50 శాతానికి పడిపోయాయి. గతంలో 20 శాతం మాత్రమే వున్న హిందీ వ్యాపార ప్రకటనలు ఇప్పుడు 50 శాతానికి పెరిగాయి. హిందీ భాష మార్కెట్టును చేరుకుంది. చిన్న పట్టణాలు, గ్రామీణప్రాంతాల వ్యాపార ప్రకటనల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఇక మహానగరాల విషయానికి వస్తే అది ఒక పెద్ద మార్కెట్టు. దీన్ని మనం గ్లోబల్ మార్కెట్ అనికూడా అనవచ్చు. ఇక్కడ హిందీ నిలదొక్కుకోలేదనటం నిజం. ఇక్కడ అది పెద్దయెత్తున పోటీని ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇక్కడ ఇంగ్లీషుతో పని గడిచిపోతుంది. చైనీస్ లేదా జపనీస్ భాషలలాగా ఇక్కడ హిందీ తప్పనిసరియేం కాదు. అక్కడి భాషలు మార్కెట్ కి ఒక అనివార్యమయిన అవసరం. దీన్ని నేను ఒక భాషా అసమతుల్యత అంటాను. ఇది చాలా సుదీర్ఘకాలం పాటు కొనసాగే ఒక స్థితి విశేషమని నేను భావిస్తాను. దీన్ని మనం ఏమీ చేయలేం. అయితే హిందీ ఒక సువిశాలమయిన స్థానాన్ని నిర్మించుకుందని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు.

*మీ కొత్త కవితా సంకలనం 'సృష్టి కీ రచనా' (సృష్టి నిర్మాణం) లో ఒక కవిత వుంది – 'విజ్ఞానపు చీకటిలో మంచి నిద్ర వస్తుంద'ని. విజ్ఞానశాస్త్రంపట్ల హిందీలో వున్న నైరాశ్యభావం అలాగే కొనసాగుతుందా? విజ్ఞానశాస్త్రాన్ని హిందీ తనలో ఇముడ్చుకోగలుగుతుందా? అది విజ్ఞానశాస్త్రలేఖనభాషగా మారగలుగుతుందా?*

చూడండీ... "విజ్ఞానపు చీకటి..." లక్ష్యం విజ్ఞానానికి వ్యతిరేకమయినది కాదు. అది ఒక సాధారణమయిన అనుభవం. నిద్ర పోవటానికి ముందు మనం దీపం ఆర్పుతాం. చీకటిలో బాగా నిద్ర పడుతుంది. దీన్ని దయచేసి సాధారణీకరించవద్దు. ఇది విజ్ఞానశాస్త్రాన్ని సమర్థిస్తుంది. ఈ కవితలో రైలు, విమానాల గొప్పతనాన్ని అంగీకరిస్తూ చివరిలో వచ్చే పంక్తి అది. విజ్ఞానశాస్త్రభాషగా మారటం అనే అంశం అతి పెద్ద అంశం. హిందీ ఇప్పటికీ విజ్ఞానశాస్త్రభాషగా రూపాంతరం చెందలేకపోయింది. దీనికి ప్రధాన కారణం విద్యారంగానికి చెందిన మహాసంస్థలు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విజ్ఞానశాస్త్ర అధ్యనం ఇప్పటికీ ఇంగ్లీషు మాధ్యమంలోనే కొనసాగుతుంది. ఇప్పటికీ ప్రత్యామ్నాయభాష గురించిన అన్వేషణ జరగటం లేదు. ఇది మంచి పద్ధతి అని నేను అనుకోవటం లేదు. ■

# కేదార్‌నాథ్ సింగ్ కవితలు

తెలుగు : వెన్నా వల్లభరావు

## జానపద కథ

అనగనగా ఒక రాజు
ఒకానొక రోజు ఆ రాజు మరణించాడు
అంతిమ యాత్రకి ఏర్పాట్లు చేశారు
బంగారు పాడె కట్టారు
దాన్ని ఎంతో అందంగా అలంకరించారు
రాజుగారి శవాన్ని దానిపై ఉంచారు
ఠీవిగా ఉన్న ఆ శవాన్ని చూసి
ఎవ్వరూ అనలేకపోయారు –
ఆయన రాజు కాదని

ముమ్మందుగా మంత్రి వచ్చాడు
శవం ముందు తలవంచుకుని నిలబడ్డాడు
తర్వాత పురోహితుడు వచ్చాడు
ఏమంటున్నాడో తెలియదు గానీ
అతని పెదాలు కదిలాయి
చాలాసేపు ఏదో గొణుగుతూ ఉండిపోయాడు
అటుపిమ్మట అంబారీ ఏనుగు వచ్చింది
తొండం పైకెత్తి రాజుగారిపట్ల
గౌరవం ప్రదర్శించింది
ఆ తర్వాత అశ్వాలు వచ్చాయి –
నల్లనివి, తెల్లనివి
అక్కడి వాతావరణాన్ని చూసి
సకిలించాలో సకిలించకూడదో
నిర్ణయించుకోలేకపోయాయి

తర్వాత క్రమక్రమంగా
వడ్రంగి
చాకలి
క్షురకుడు
కుమ్మరి – అందరూ వచ్చారు
ధగధగలాడిపోతున్న పాడె చుట్టూ
వినయంగా నిల్చున్నారు అందరూ

పాడె చుట్టుపక్కల
ఒక చిత్రమైన విషాదం
అందరూ శోకగ్రస్తులై కనిపిస్తున్నారు
మంత్రి దుఃఖిస్తున్నాడు
ఎందుకంటే ఏనుగు దుఃఖిస్తుంది
ఏనుగు దుఃఖిస్తుంది
ఎందుకంటే అశ్వాలు దుఃఖిస్తున్నాయి
అశ్వాలు దుఃఖిస్తున్నాయి
ఎందుకంటే పచ్చిక దుఃఖిస్తుంది
పచ్చిక దుఃఖిస్తుంది
ఎందుకంటే వడ్రంగి దుఃఖిస్తున్నాడు.■

## రెండు నిముషాలపాటు మౌనం

సోదర సోదరీమణులారా!
ఈరోజు అస్తమించబోతుంది
అస్తమిస్తున్న రోజుకి
రెండు నిముషాలపాటు మౌనం

అంతరించిపోతున్న పక్షికి
అడుగంటిపోతున్న నీటికి
ఆవహిస్తున్న రాత్రికి
రెండు నిముషాలపాటు మౌనం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kavitaa+26**

* * *